క్లుప్తంగా

మంగంపేట సమస్యలు పరిష్కరించండి



ఎంపీ మిథున్‌రెడ్డికి సమస్యను తెలుపుతున్న గ్రామస్తులు

ఓబులవారిపల్లె : మంగంపేట కాపుపల్లె, హరిజనవాడ, అరుంధతివాడ, అగ్రహారం సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు శనివారం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆర్‌ఆర్ 5 పునరావాస కాలనీలో సమస్యలు, అభివృద్ధి పనులు తదితర అంశల గురించి వారు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి వెంటనే స్పందించి గ్రామస్తులకు మెరుగైన పునరావాసం ఏర్పాటు చేయడంతోపాటు సమస్యలను సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కరం చేస్తానని హామీ ఇచ్చారు.

శ్రమదానం



సంబేపల్లె : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛత కోసం శ్రమదానం నిర్వహించారు. కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి విపిన్ కుమార్ ఆదేశాలను అనుసరించి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం పిలుపు మేరకు సంబేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు శ్రమదానం చేశారు. పాఠశాల గేటుకు ఇరువైపులా ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించారు.

రక్తదానం

రాజంపేట టౌన్ : కొన్ని సమయాల్లో మనం చేసే రక్తదానం ఒక మనిషి ప్రాణాలను నిలుపుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పురుషోత్తం తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆయుష్మాన్‌భవ సేవ పక్వాడా కార్యక్రమంలో భాగంగా శనివారం రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కడప రిమ్స్ బ్లడ్ బ్యాంక్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ప్రవీణ్, కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ కో–ఆర్డినేటర్ డాక్టర్ బి.రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎల్.రాజమోహన్‌రెడ్డి, కె.వెంకటనరసయ్య, ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

శంకర్‌కు సనాతన ధర్మ సారథి బిరుదు

నందలూరు (రాజంపేట) : నందలూరు వాసి, రాజంపేట సెకండ్ క్లాస్ న్యాయాధికారి పసుపులేటి శివశంకర్‌కు శనివారం సనాతన ధర్మ సారథి బిరుదును ప్రదానం చేశారు. తిరుపతి పట్టణంలోని రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని చెలికాని అన్నారావు సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో జార్ఖండ్ సుభాష్ చంద్రబోస్, తిరుపతి, హర్యాన సంస్కృత విద్యాలయం వైస్ ఛాన్సలర్లు గంగాధర్ పాండా, కృష్ణమూర్తి, శ్రేయాన్స్ ద్వివేది ఈ బిరుదును ఆయనకు ప్రదానం చేశారు.

ఆర్థిక సహాయం

చిట్వేలి : కెఎస్ అగ్రహారానికి చెందిన మోడపోతుల నరసింహులు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆర్థికంగా ఇబ్బందులుపడుతుండటంతో విషయం తెలుసుకున్న చిట్వేలి హెల్ప్ లైన్ సొసైటీ వారు రూ. 30100లు ఆర్థిక సహాయం అందించినట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి గాడి ఇంతియాజ్ అహ్మద్ తెలియజేశారు.

నిందితులను శిక్షించాలి

వీరబల్లె (రాయచోటి టౌన్) : చిత్తూరు జిల్లాలో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థిని భవ్యశ్రీని హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెదివీటి నరసింహులు డిమాండ్ చేశారు. శనివారం వీరబల్లె మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులతో కలసి నిరసన తెలిపారు.

విలువలు పెంపొందించుకోవాలి

రాజంపేట రూరల్ : ప్రతి ఒక్కరూ మానవత విలువలను పెంపొందించుకోవాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా కోరారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మానవత ఆధ్వర్యంలో శనివారం దేశభక్తి, మానవతా విలువలు, యోగాపై 10వ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేశభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. దేశప్రతిష్టను ప్రపంచానికి తెలియజేసే విధంగా మీరు ఎంతో ఉన్నత స్థితికి చేరుకోవాలని కోరారు. అదే విధంగా ప్రతి రోజు యోగా చేయటం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంను, మానసిక పరిపక్వతను పొందాలని కోరారు.

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

ఓబులవారిపల్లె : రాయచోటిలో జరిగిన ఎస్జీఎఫ్ఐ ఎంపికలలో వైకోట జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు అండర్–14లో బేస్‌బాల్ నందు సాయికుమార్, సాఫ్ట్‌బాల్‌లో సాయికుమార్, మహేష్, అండర్–17 విభాగం సాఫ్ట్ బాల్‌లో మనోజ్, గురుతేజ, యతిన్ చందన్, బేస్‌బాల్‌లో గణేష్, గురుతేజ, మోహన్ గాంధీ రాష్ట్ర స్థాయికి ఎంపికై నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అబ్దుల్ కరీం తెలిపారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే లక్ష్యం

- జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి
- కలెక్టర్ గిరీషా పీఎస్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



రామాపురం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



లక్కిరెడ్డిపల్లె: మాట్లాడుతున్న ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

రామాపురం : దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని నల్లగుట్టపల్లె గ్రామ సచివాలయంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్, శాసనసభ వ్యవహార సమన్వయకర్త, ప్రభుత్వ విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కలెక్టర్ గిరీషా పీఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. సీఎం జగన్‌కు ఇంత మంచి ఆలోచన రావడం మనందరం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. ఇక్కడ వైద్యం పొందుతున్న ప్రతి ఒక్కరి పేరు రిజిస్టర్ చేసుకొని వారి వ్యాధి నయం అయ్యేవరకు వైద్యులు మానిటరింగ్ చేయాలన్నారు. హెల్త్ క్యాంపులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిరంతరం పేదల కోసం శ్రమిస్తూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలనే తపనతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రతి ఒక్కరూ పైసా ఖర్చు లేకుండా అన్ని వ్యాధులకు ఈ క్యాంపుల ద్వారా ఉచిత వైద్యం పొందాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య, ఎంపీపీ జనార్దన్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటరమణ, ఎంపీటీసీ వెంకటసుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ విశ్వనాథరెడ్డి, సర్పంచ్ నాగభూషన్ రెడ్డి, వైద్యులు, వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యం జగనన్న ఆరోగ్య సురక్షతో పదిలం

సంబేపల్లె : ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రధానమని, అది జగనన్న ఆరోగ్య సురక్షతో సాధ్యమని ప్రభుత్వ వైద్యులు తెలిపారు. శనివారం మండల పరిధిలోని నారాయణరెడ్డిపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విలేజ్ క్లినిక్ నందు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అలివేలమ్మ, సింగల్ విండో డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి, ఎంపీటీసీ రాజేశ్వరీ, ఎంపీడీఓ నరసింహులు, తహసీల్దార్లు మహేశ్వరీ బాయ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ మధుసూదన్ రెడ్డి, వైద్యులు సూర్యనారాయణ రెడ్డి, రామరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి ఉచితంగా వైద్యం

లక్కిరెడ్డిపల్లి : ప్రతి పేదవారికి ఉచితంగా వైద్యం అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని పందిళ్లపల్లె గ్రామ పంచాయతీలో సర్పంచ్ బాబు, ఎంపీటీసీ ఎల్లమ్మలతో కలిసి నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది పేదల గడప తొక్కి వైద్యం అందించడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఉదయ్ శంకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణ రెడ్డి, మల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, ఈఓపీఆర్‌డీ పట్నాయక్, కోనంపేట, దేవలంపల్లి పీహెచ్‌సీ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష

గాలివీడు : పేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక వరంలా అందించిందని వైస్ ఎంపీపీ యదుభూషన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం బోరెడ్డిగారి పల్లెలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రజా ఆరోగ్యానికి ప్రత్యేక చర్యలు చేపట్టారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షను పేదలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఎంపీడీఓ శేఖర్‌నాయక్, సర్పంచ్ నారయణ, ఎంపీటీసీ సభ్యులు గడ్డం చంద్ర ప్రకాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటనారాయణరెడ్డి, ఉప సర్పంచ్ మన్సూర్, వైద్యాధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నమండెం : మండల పరిధిలోని చాకిబండ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీరాములునాయక్, ఇంచార్జ్ ఎంపీడీఓ సురేష్‌బాబులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమని తెలిపారు. ఈ సదావకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్య రక్షణ

రైల్వేకోడూరు అర్బన్ : పౌష్టికాహారంతోనే ఆరోగ్య రక్షణ అని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం అనంతరాజుపేట అంగన్‌వాడీ కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇటువంటి ఆరోగ్యకరమైన స్థానికంగా లభ్యమయ్యే చిరుధాన్యాలు ఇతర కూరగాయలు తీసుకోవడం వలన పౌష్టికాహారం అందుతుందని తెలియజేశారు. సూపర్‌వైజర్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ తమ సెక్టార్ పరిధిలోని పిల్లలు, గర్భిణులకు రక్త పరీక్షలు నిర్వహించడం, పలు అనారోగ్య సమస్యలు గుర్తించి వైద్యసేవలు అందింపజేయడం జరిగిందన్నారు. పౌష్టికాహారం వలన మాతాశిశు మరణాలు తగ్గుతాయని తెలిపారు. అనంతరం పౌష్టికాహారాల స్టాల్స్‌ను ప్రభుత్వవిప్ కొరముట్ల సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు క్రిష్ణవేణి, సుజాత, సుబ్బలక్ష్మి , సూర్యకుమారి, పార్వతి, సుబ్బరత్న, గాయత్రి, దనలక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్‌కు నివాళి

రాయచోటి అర్బన్ : రోజుకు రోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్న వ్యవసాయరంగం పరిరక్షణ కోసం నిర్వహించే సమరశీల పోరాటాలే హరిత ఉద్యమ పితామహుడు డాక్టర్ స్వామినాథన్‌కు ఘనమైన నివాళి అని రైతుసంఘం నేతలు అన్నారు. స్థానిక అంబేద్కర్ చిత్రపటం వద్ద ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రంగారెడ్డి, ఎస్.శ్రీనివాసులు, సాంబ శివ, సుధీర్‌కుమార్, రెడ్డెయ్యలు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలను మరువవద్దు



రైల్వేకోడూరు అర్బన్: అమృత కలశంతో అధికారులు

లక్కిరెడ్డిపల్లె : దేశ రక్షణకోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరులకు గౌరవ సూచకంగా మేరీ మిట్టి – మేరీ దేశ్ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరుగుతోందని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లి మండలంలో సేకరించిన మట్టిని స్థానిక అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, ఎంఈఓ చక్రేనాయక్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దేశ సంరక్షణకు పాటుపడేవారే సైనికులు

రైల్వేకోడూరు అర్బన్ : దేశ సంరక్షణకు పాటుపడేవారే సైనికులని ఎంఈఓ రామయ్య తెలిపారు. రైల్వేకోడూరు మండల కార్యాలయం వద్ద వివిధ గ్రామాల నుంచి సేకరించిన మట్టిని అమృత కలశం ద్వారా మేరీ మిట్టి – మేరీ దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమరవీరుల త్యాగాలను మరువవద్దని ఎంఈఓ తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ నాగార్జున, కె.పార్థసారధి, పీఈటీ శంకర్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

పుల్లంపేట : మండల పరిధిలోని టి.కమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడు సయ్యద్ సత్తాజ్ హుస్సేన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మేరీ మిట్టి – మేరీ దేశ్ చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణారెడ్డి, బాలనరసింహులు, రమణయ్య, హేమలత తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయండి

రాయచోటి అర్బన్ : పట్టణంలోని ఠాణా వద్ద నుంచి సుండుపల్లె మార్గంలోని రింగురోడ్డు వరకు సాగుతున్న రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లతో కలసి రోడ్డువిస్తరణ, సైడ్ డ్రైనేజీ నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విస్తరణ పనులకు స్థల సేకరణకు రోడ్డుకు ఇరువైపుల సమంగా సేకరించాలన్నారు. విస్తరణ పనులను గృహాల యజమానుల నుంచి ఎదురయ్యే అభ్యంతరాలను మున్సిపల్, ఆర్‌అండ్‌బీ అధికారులు ఓపికగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఇబ్బందులు లేకుండా డ్రైనేజీని నిర్మించాలన్నారు. జాతీయ రహదారిలో అసంపూర్తిగా ఉన్న రోడ్డు, సైడ్‌డ్రైన్‌ల నిర్మాణం పనులను సైతం వేగవంతంగా పూర్తిచేయాలంటూ సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లతో కలసి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో రూ. 2.24కోట్లతో నిర్మాణంలో ఉన్న మున్సిపల్ సభా భవనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఎస్ఈ వై.సహదేవరెడ్డి, కడప ఎస్ఈ పి.మహేశ్వరరెడ్డి, డీఈ వెంకటసుబ్బయ్య, జేఈ గిరీశ్వరరావు, వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్, కమిషనర్ గంగాప్రసాద్, కౌన్సిలర్లు కొలిమి చాన్‌బాషా, రౌనఖ్ హుస్సేన్, ఆసిఫ్‌అలీఖాన్, షబ్బీర్ అహమ్మద్, గౌస్‌ఖాన్, వైఎస్ఆర్‌సిపి నేతలు రియాజ్, రియాజుర్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ స్టేడియం పనుల పరిశీలన

రాయచోటి : బావితరాల క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా రాయచోటి స్టేడియంను అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రమైన రాయచోటి పరిధిలో నిర్మితమవుతున్న క్రికెట్ స్టేడియం నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి అధికారులతో కలిసి శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సహకారంతో ఏర్పాటైన నూతన జిల్లా కేంద్రంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. 29 ఎకరాలు సేకరించి అందులో నాలుగు ఎకరాలు స్టేడియం నిర్మాణాన్ని చేపట్టామన్నారు. త్వరలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చేతులమీదుగా భూమిపూజ చేస్తామని పేర్కొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశే సీఎం జగన్ లక్ష్యం

జగనన్న ఆరోగ్య సురక్షలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



ఒంటిమిట్ట: కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

సిద్దవటం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం కోసం పెద్దపీట వేశారని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. సిద్దవటం మండలంలోని ఉప్పరపల్లె గ్రామ పంచాయతీలోని ఎస్‌పీబీవీడీ సభా హైస్కూల్‌లో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యాక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యంధ్రప్రదేశే సీఎం జగన్ లక్ష్యమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పేదల సంపూర్ణ ఆరోగ్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్షను సీఎం జగన్ ప్రవేశపెట్టాన్నారు. సచివాలయం, వలంటరీ వ్యవస్థల ద్వారా గ్రామాల్లో ఉన్న అనారోగ్య వ్యక్తులను గుర్తించి వారికి వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, ఉప మండలాధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏకుల రాజేశ్వరిరెడ్డి, సర్పంచ్‌లు బాలాజి, చేపూరి ఓబయ్య, శ్రీకాంత్, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, రిమ్స్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ దీపిక, కడప జనరల్ మెడిషన్ వైద్యులు సయ్యద్ మాలిక్, వైద్య సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్య భాగ్యం

రాజంపేట టౌన్ : ప్రతి ఒక్కరు సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డితో కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. మనిషికి అన్నింటికంటే ఆరోగ్యం ప్రధానమైనదని గుర్తించిన ఏకైక నాయకుడు జగన్ అన్నారు. అందుకే జగనన్న ఆరోగ్య సురక్ష అనే బృహత్తరమైన కార్యక్రమానికి సీఎం శ్రీకారం చుట్టారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, కమిషనర్ జనార్దన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జెనుగు కృష్ణారావుయాదవ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి వైద్య సేవలు అందిస్తాం

నందలూరు (రాజంపేట) : ప్రతి ఇంటికి వైద్య సేవలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి అన్నారు. శనివారం పాటూరు పంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష వైద్య సేవలను ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, ఎంపీపీ మేడా విజయ్ భాస్కర్ రెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో పాటూరు సర్పంచ్ అక్కిరెడ్డి స్వరూప, మండల పార్టీ అధ్యక్షుడు అన్నం నాగేంద్ర, జిల్లా వక్ఫ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, ఎంపీడీఓ సౌభాగ్యమ్మ, వైద్యాధికారులు సృజన, చంద్రశేఖర్ రెడ్డి, అనురాధ, వైఎస్సార్‌సీపీ నాయకులు గడికోట సుబ్బారెడ్డి, అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, తోట శ్రీనివాసులు, పల్లం రాజా, మారెం బాలసుబ్రమణ్యం, ఓర్సు శ్రీనివాసులు, పెనుబాల నాగసుబ్బమ్మ, ఆర్ముగం విశ్వనాథ్, బూసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కాకి చంద్ర, విజయుడు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్

ఒంటిమిట్ట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో మన రాష్ట్రం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా నిలుస్తుందని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మంటపంపల్లి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కొత్తమాధవరంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి తీపుపాలు భార్య పేరం మహాలక్షుమ్మకు వైఎస్సార్ ప్రమాద బీమా రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. అనంతరం మంటపంపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు సుండు వెంకటసుబ్బారెడ్డి మృతదేహానికి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రోగులను పరిశీలిస్తున్న వైద్యులతో మాట్లాడి, పలు రకాల రోగాలకు సంబంధించి పంపిణీ చేస్తున్న మందులను, పరీక్షలను ఎమ్మెల్యే మేడా పరిశీలించారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ నాగరాజు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, ఎంఎస్ఓ సురేష్ కుమార్, ఎంపీడీవో రెడ్డయ్య, తహసీల్దార్ మాధవి లత, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గజ్జుల శ్రీనివాసులరెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ హిమ స్వేత, ఆర్థోపెడిక్ హెచ్ఓడి డాక్టర్ రామమనోహర్, రిమ్స్ వైద్యురాలు లక్ష్మీప్రసన్న, గైనకాలజిస్ట్ అసిస్టెంట్, ప్రొఫెసర్ రిమ్స్ డాక్టర్ రేఖారావ్, గైనకాలజిస్ట్ రిమ్స్ డాక్టర్ త్రివేణి, రిమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జజియా మెహతాబ్, ఈఓపీఆర్‌డీ రంగయ్య, సర్పంచులు శేఖర్‌రెడ్డి, సుంకేసుల బాదుల్లా, మేరువ శివనారాయణ, ఎంపీటీసీలు ముమ్మడి నారాయణరెడ్డి, సుంకేసుల బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్య సేవలు

వీరబల్లె (రాయచోటి టౌన్) : ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ పని చేస్తున్నారని దిగువ రాచపల్లె సర్పంచ్ నాగులమ్మ తెలిపారు. శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా దిగువ రాచపల్లెలో గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. గ్రామంలో మొత్తం 500 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఎంపీడీఓ మల్లీశ్వరి, స్పెషల్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, వైద్యాధికారులున్నారు.

ఆరోగ్యవంతులే నిజమైన సంపన్నులు



రైల్వేకోడూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న కొరముట్ల

పుల్లంపేట: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రభుత్వ విప్, రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం మండలంలోని కొమ్మనవారిపల్లి గ్రామ సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కోటి అరవై రెండు లక్షల కుటుంబాలు ఆరోగ్యవంతంగా ఉండాలన్న ధ్యేయంతో 45 రోజులపాటు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, మండల కన్వీనర్ ముస్తాక్, కుమార్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు, శ్రీనివాసులు, సుధాకర్ రాజు, మల్లికార్జున రెడ్డి, కంటి వైద్య నిపుణులు ఓబులేశు, రంగారెడ్డి, సర్పంచ్ వడ్డి రాములమ్మ, చెంగయ్య, ఎంపీటీసీ చెంగయ్య, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యం

ఓబులవారిపల్లె : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యమని ఎంపీపీ విజయారావు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నఓరంపాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అనారోగ్యంతో బాధపడుతున్నవారిని గుర్తించి కార్పొరేట్ వైద్యులచే వైద్యం అందించి ఉచితంగా మందులను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి నాగభూషణం, ఎంపీటీసీ దుర్గా ప్రసాద్, మాజీ సర్పంచ్ ముక్కా రమేష్ కుమార్ రెడ్డి, ఆర్ఐ రామ్మోహన్, వైద్యులు గురు మహేష్ , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం జగనన్న సురక్ష లక్ష్యం

చిట్వేలి : ప్రజలందరికీ ఆరోగ్య సేవలు అందించడమే జగనన్న సురక్ష లక్ష్యమని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎల్‌వీ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇందులో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్ర, సర్పంచ్‌లు ఉమామహేశ్వర్ రెడ్డి, బాలనరసింహులు, తహసీల్దార్ శిరీషా, ఐసీడీఎస్ సీడీపీఓ రాజేశ్వరీ, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెనగలూరులో..

పెనగలూరు : ప్రజలు ఆరోగ్యవంతులైతే వారే నిజమైన సంపన్నులని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం చక్రంపేటలో వైఎస్సార్ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో 368 మందికి ఓపీ చేసి వారికి ఉచితంగా మందులు అందజేశామన్నారు. కంటి అద్దాలు అవసరమైన వారికి కంటి ఉద్దాలు ఉచితంగా అందించామన్నారు. అధికారులు, వైద్య సిబ్బంది మీ ముంగిటకు వచ్చి వైద్య పరీక్షలతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారంటే జగనన్న తీసుకున్న నిర్ణయమని వారు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సుబ్బరాయుడు, ఎంపీడీఓ వరప్రసాద్, వీరనారాయణ రెడ్డి, వైద్యులు తౌసిఫ్, ధనశ్రీ, లలితాదేవి, తేజశ్వినీ, సీహెచ్ఓ రాజులతోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన ఆరోగ్యం

రైల్వేకోడూరు : అనారోగ్యంతో బాధపడేవారిని గుర్తించి మెరుగైన వైద్యం అందించడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం మండలంలోని అనంతరాజుపేట ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని జల్లెడ పెట్టి అందరికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి నయం అయ్యేవరకు తోడుంటామని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచడమే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని తీసుకువచ్చారన్నారు. ఆపరేషన్‌లు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందిస్తామన్నారు. కార్యక్రమంలో పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, సుధాకర్‌రాజు, సుబ్బరామరాజు, జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి రఘురాం, జెడ్పీటీసీ రత్నమ్మ, తోట శివసాయి, ఎంపీటీసీలు బండారు మల్లిఖార్జున, జనార్దన్‌రాజులు తదితరులు పాల్గొన్నారు.